క్లుప్తంగా

అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం: ఉడుముల పిచ్చిరెడ్డి

ఫిరంగిపురం: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని గుంటూరు జిల్లా బూత్ కమిటీల విభాగం అధ్యక్షుడు ఉడుముల పిచ్చిరెడ్డి హెచ్చరించారు. అసెంబ్లీ సాక్షిగా హిందుపురం ఎమ్మెల్యే ఎన్.బాలకృష్ణ చేసిన అనుచిత వ్యాఖ్యలను శనివారం తన నివాసంలో ఆయన ఖండించారు. బాలకృష్ణ అధికారికంగా సర్టిఫికెట్ తీసుకున్న మానసిక రోగి అన్న సంగతి జగమెరిగిన సత్యమన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఇతర నాయకులపై అనుచితంగా మాట్లాడటం బాలకృష్ణకు తగదని హితవు పలికారు. చేసిన వ్యాఖ్యలను ఆయన వెనక్కి తీసుకోవాలన్నారు. మీడియా ముఖంగా మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన



ఫిరంగిపురం: పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సర్పంచ్ కంజుల పద్మావతి అన్నారు. మండలంలోని మేరికపూడిలో స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా శనివారం పరిశుభ్రతపై చైతన్యసదస్సు నిర్వహించారు. పద్మావతి మాట్లాడుతూ అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తే వారు చైతన్యవంతులై సమాజాభివృద్ధికి పాటుపడతారన్నారు. అనంతరం నుదురుపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యాన బాలికలు, గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య పరీక్షలు చేశారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ వెంకటేశ్వర్లు. వైద్యురాలు యానీగ్రేస్, కార్యదర్శి విష్ణువర్ధన్‌రావు, సీహెచ్‌వో వెంకటలక్ష్మీ, హెచ్ఎస్, సుదర్శన్‌రాజు. ఆరోగ్యసిబ్బందిపాల్గొన్నారు.
వేములూరిపాడులో: వేములూరిపాడులో ఫిరంగిపురం పీహెచ్‌సీ ఆధ్వర్యాన స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛత దివస్ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోత్స్న, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

పెనుమాకలో బాలల రక్షణ కమిటీ



తాడేపల్లి రూరల్: పెనుమాకలో గుడ్ షెపర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యాన బాలల రక్షణ కమిటీని శనివారం ఏర్పాటు చేశారు. సిస్టర్ విద్య మాట్లాడుతూ పెనుమాకలో కృప కూడిన చర్చి వద్ద విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. బాలబాలికల రక్షణ, వారి అభివృద్ధికి ఇప్పటి వరకు మంగళగిరి, పెదకాకాని, తుళ్ళూరు మండలాల్లో.. బాలికలపై జరిగే లైంగిక దాడుల నుంచి ఎలా తప్పించుకోవాలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. మహిళా పోలీస్ ఎం.అరుణిమ్మ మాట్లాడుతూ బాలల అభివృద్ధికి ఇలాంటి కమిటీ ఏర్పాటు చేయడం ఆనందదాయకమన్నారు. పెనుమాకను బాలబాలికల హింసారహిత గ్రామంగా నిలబెడతామని పేర్కొన్నారు. అనంతరం చైల్డ్ ప్రొటెక్షన్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, గుడ్ షెపర్డ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది పోతురాజు, అనిల్‌కుమార్, నాగమణి, ఇశ్రాయెల్, విజయలక్ష్మి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఘనంగా దసరా సంబరాలు



మోతడక(తాడికొండ): మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో దసరా సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ వస్త్రాలతో కళాశాలకు వచ్చిన విద్యార్థులు ఏఐ విభాగం ఆధ్వర్యాన కృత్రిమ మేధతో బొమ్మల కొలువు నిర్వహించారు. బతుకమ్మ, కోలాటం, మెహందీ, మ్యూజికల్ చైర్స్ పలు పోటీలు జరిగాయి. విద్యా సంస్థల చైర్మన్ వైవీ ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నాగశ్రీనివాసరావు, డీన్‌లు డాక్టర్ వీవీ సుబ్బారావు, డాక్టర్ పి.బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తాడికొండలో చింతచెట్టు కూడలిలో కాత్యాయనీదేవిగా ..



కనకదుర్గ ఆలయంలో లలితాత్రిపురసుందరీదేవి



కాళీమాత ఆలయంలో..



మహంకాళి ఆలయంలో

శాంకరీ శ్రీకరీ..

వైభవంగా దసరా ఉత్సవాలు

మంగళగిరి టౌన్: జగమేలే జగజ్జననికి భక్తజనం జేజేలు పలికింది. మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల మండలాల్లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో సాగుతున్నాయి. అమ్మవారిని కనులారా దర్శించుకున్న భక్తులు తన్మయత్వంలో మునిగిపోయారు. మంగళగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం అమ్మవారు శ్రీ సంతానలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈఓ సునీల్‌కుమార్ ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

- గంగా భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారు గాయత్రీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈఓ గోపి ఏర్పాట్లను పర్యవేక్షించారు.
- మంగళగిరి పట్టణ పరిధిలోని గౌతమ బుద్ధ రోడ్ రాజీవ్ గృహకల్ప రోడ్డు వెంటఉన్న శ్రీ కాళీమాత ఆలయంలో అమ్మవారు శ్రీ లలితా త్రిపురసుందరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు కుంకుమార్చన చేశారు.
- పాత మంగళగిరి దుర్గ నగర్ బైపాస్ వెంట ఉన్న శ్రీ కనకదుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



తాడేపల్లిలో త్రిపురతాండేశ్వరస్వామి ఆలయంలో..

దుగ్గిరాల: కంఠంరాజుకొండూరులోని శ్రీ మహంకాళి దేవస్థానంలో శనివారం అమ్మవారు భక్తులకు శ్రీ లలితాత్రిపురసుందరీదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈవో సునీల్‌కుమార్ పర్యవేక్షించారు.
తాడేపల్లి రూరల్: తాడేపల్లి పరిధిలో శ్రీ గంగా బాలాత్రిపుర సుందరీదేవి శ్రీ రాజరాజేశ్వరి సమేత త్రిపుర తాండేశ్వరస్వామి దేవాలయంలో, ఉండవల్లి రెడ్ల రామమందిరంలో అమ్మవారు లలితా త్రిపురసుందరీదేవిగా దర్శనమిచ్చారు. రెడ్ల రామమందిరంలో అన్నదానం చేశారు.
తాడికొండ: తాడికొండ చింతచెట్టు కూడలిలో కాత్యాయనీదేవిగా అలంకరించారు.



భక్తులకు అన్నప్రసాదం

ప్రజల భద్రతే ధ్యేయం

ఎస్పీ వకుల్ జిందాల్

మంగళగిరి టౌన్: ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ప్రజల భద్రతే ప్రధాన ధ్యేయంగా విధులు నిర్వర్తించాలని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. మంగళగిరి నగర పరిధిలోని జాతీయ రహదారి వెంబడి ఉన్న నూతన డీఎస్పీ కార్యాలయాన్ని శనివారం ఆయన పరిశీలించారు. రికార్డులను తనిఖీలు చేసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ కేసుల సత్వర దర్యాప్తుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రత్యేక కార్యాచరణతో కేసులను ఛేదించి బాధితులకు అండగా నిలవాలని పేర్కొన్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని, విచారణలో పారదర్శకత, నిష్పక్షపాతాన్ని పాటించాలన్నారు. మహిళలు, చిన్నారులు, బలహీన వర్గాలపై జరిగిన నేరాలు ప్రాధాన్యతగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు.



డీఎస్పీని కేసుల వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎస్పీ వకుల్ జిందాల్

వీవీఐపీ, వీఐపీల పర్యటనల దృష్ట్యా చేయవలసిన భద్రతా చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల రాకపోకలపై ప్రత్యేక నిఘా పెట్టి శాంతిభద్రతలకు ఆటంకం కలగకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ, ఎస్‌బీ సీఐ అలహరి శ్రీనివాస్, మంగళగిరి రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ సీహెచ్ వెంకట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాషువా జీవితం ఆదర్శప్రాయం

మంగళగిరి టౌన్: మహాకవి గుర్రం జాషువా జీవితం ఆదర్శప్రాయమని వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నాగేశ్వరరావు అన్నారు. నగర పరిధిలోని డిగ్రీ కళాశాలలో శనివారం గుర్రం జాషువా జయంతి వేడుకలను విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ అధికారి ఎర్రగుంట్ల ప్రేమ్‌రాజ్ నాగేశ్వరరావుకు గుర్రం జాషువా చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ కాలంతో పాటు నిలబడిన మహాకవి తెలుగువారి గుండె చప్పుడుగా అభివర్ణించారు. మూఢాచారాలు, అసమానతలు, దురాచారాలపై తిరగబడి పోరాడిన వ్యక్తి జాషువా అని కొనియాడారు. విద్యార్థులు జాషువాలా అక్షరాన్ని ఆయుధంగా చేసుకోవాలని, చదువుతో పాటు సమాజ నిర్మాణానికి పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నాగేశ్వరరావుకు చిత్రపటాన్ని బహూకరిస్తున్న ప్రేమ్‌రాజ్

కార్మికుల కష్టార్జితాన్ని దోచుకోవడం అన్యాయం

తాడేపల్లి రూరల్: ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల కష్టాన్ని యాజమాన్యం దోచుకోవడం అన్యాయమని యూనియన్ నేత కె. స్టీవెన్ అన్నారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టీవెన్ మాట్లాడుతూ కార్మికులు దీక్షలు ప్రారంభించి 298 రోజులైందని, ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకపోవడం దారుణమని విమర్శించారు. మంత్రి నారా లోకేష్ కార్మికుల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. సంఘ నేతలు నాగేశ్వరరావు, సుభాని, అంకయ్య, సాంబశివరావు, కార్మికులు ఇమాంబి, శారమ్మ, రమాదేవి, కాసమ్మ తదితరులు పాల్గొన్నారు.



దీక్షా శిబిరం వద్ద యూనియన్ నేత స్టీవెన్, ఇతర నాయకులు

చిరంజీవికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే..

- అసెంబ్లీలో బాలకృష్ణ వ్యాఖ్యలు
- వైఎస్సార్ సీపీ తాడికొండ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు

తాడికొండ: మతి స్థిమితం లేని బాలకృష్ణకు అసెంబ్లీలో మాట్లాడించేందుకు అనుమతి ఉందా అని తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు (డైమండ్) అన్నారు. అసెంబ్లీలో బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై స్పందించిన ఆయన సినిమా ఇండస్ట్రీలో చిరంజీవికి వచ్చిన ఆదరణ తట్టుకోలేకపోతున్నారన్నారు. 'ఫిల్మ్ డెవలప్‌మెంట్'లో సొంత పార్టీ వారే తన పేరును 9వ నంబర్‌లో చేర్చడం వెనుక ఎవరి పాత్ర ఉందో నిజం తెలుసుకున్న బాలకృష్ణ ఈ మెంటల్ వ్యాఖ్యలకు దారితీసిందన్నారు. పవన్ కళ్యాణ్ వల్లే ఇది జరిగిందని ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేశాడని, ఇందుకు అసెంబ్లీని, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని అడ్డుపెట్టుకొని దూషించడం సిగ్గుచేటన్నారు. వైఎస్సార్ ఆయన కుటుంబం లేకపోతే బాలకృష్ణ జైలు పక్షిగా ఉండేవాడన్నారు. బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. డాక్టర్ సర్టిఫై చేసిన తర్వాతే బాలకృష్ణకు మైక్ ఇవ్వాలని ఆయనకు అసెంబ్లీలో ప్రత్యేక స్థానం ఏర్పాటు చేయాలని కోరారు.



బాల వజ్రబాబు (డైమండ్)

వేంకటేశ్వరుడికి తోమాలసేవ



దుగ్గిరాల: రైలుపేటలోని పసుపు యార్డు సమీపంలో శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం స్వామివారికి తోమాల సేవ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సురక్షిత నీరు కాకుంటే ప్లాంటుల సీజ్



ఫిరంగిపురం: సురక్షితమైన తాగు నీరు కాకుండా ఉంటే వాటర్ ప్లాంట్‌లను తప్పనిసరిగా సీజ్ చేస్తామని ఇన్‌చార్జి ఎంపీడీవో కె.రవిబాబు శనివారం తెలిపారు. మండలంలోని 113 తాళ్లూరులో ఈనెల 21న వాటర్ ప్లాంట్‌ల్లో నీటి శాంపిల్స్ పరీక్షలు నిర్వహించామన్నారు. వేమవరం రోడ్డులో వాటర్‌ప్లాంట్‌లోని నీటిలో ఎంపీఎన్ కొలీఫామ్ బ్యాక్టీరియా శాతం ఎక్కువగా ఉందని చెప్పారు. దానిలో భాగంగా వాటర్ ప్లాంట్‌ను పంచాయతీ అధికారుల సమక్షంలో సీజ్ చేశామన్నారు. ఈవోపీఆర్డీ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి టి.వెంకట్రావు ఉన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పించండి

మంగళగిరి టౌన్: నగర ప్రజలకు జీఎస్టీ పన్నుల తగ్గింపులపై పూర్తిగా అవగాహన కల్పించాలని మంగళగిరి తాడేపల్లినగరపాలక సంస్థ కమిషనర్ అలీమ్‌బాషా సూచించారు. ఎంటీఎంసీ కార్యాలయంలో శనివారం సచివాలయ సిబ్బందికి 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్'పై కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ అలీమ్‌బాషా మాట్లాడుతూ నిత్యావసర సరుకులపై ఏ మేరకు జీఎస్టీ తగ్గిందో తెలియజేయాలన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల వస్తువులపై, విద్య, పారిశ్రామిక సంబంధమైన వస్తువులపై, ద్విచక్ర, కార్ల వంటి వాహనాలపై ఒక్కొక్క వారం ఒక్కొక్క అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శకుంతల, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్, జీఎస్టీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
ఫిరంగిపురం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా జీఎస్టీ అధికారి ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ తగ్గిన జీఎస్టీ రేట్లు మహిళలకు ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు. ప్రస్తుతం రెండు శ్లాబ్‌లు మాత్రమే ఉన్నాయని తెలిపారు. సహాయక కమిషనర్ కె.కేదారేశ్వరరావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి సీహెచ్ కల్యాణ్ కుమార్, ఇన్‌చార్జి ఎంపీడీవో రవిబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్ అలీమ్‌బాషా

కేఎల్‌యూలో ఘనంగా కుమార్తెల దినోత్సవం



తాడేపల్లి రూరల్: వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యాన శనివారం కుమార్తెల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కేఎల్‌యూ మహిళా అభివృద్ధి సెల్ కన్వీనర్ డాక్టర్ కె.రూతురమ్య మాట్లాడుతూ తల్లిదండ్రులను ప్రేమగా చూసుకోవడంలో కూతుర్లదే పైచేయి అనిపేర్కొన్నారు. కార్యక్రమంలో వర్సిటీ వీసీ డాక్టర్ జి. పార్థసారథి వర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్‌ప్రసాద్, ఎన్. వెంకటరామ్, డాక్టర్ కె.రాజశేఖర రావు, రిజిస్ట్రార్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా గోవుల తరలింపు

తాడేపల్లి పీఎస్‌లో ఫిర్యాదు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పీఎస్ పరిధిలోని 16వ నంబర్ జాతీయ రహదారి వెంట కనకదుర్గ వారధి వద్ద నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి గోవులను తరలిస్తున్న లారీని గో పరివార్ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం అడ్డుకున్నారు. జేఏసీ అధ్యక్షుడు తోట సురేష్ బాబు మాట్లాడుతూ గో చట్టాలను ఎన్ని తీసుకువచ్చినా కొంతమంది వాటికి విరుద్ధంగా కబేళాకు తరలించి వధిస్తున్నారన్నారు. అటువంటివారిపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. హైదరాబాద్ కబేళాకు శేఖర్ గౌడ్ అనే వ్యక్తి ఈ గోవులను తరలిస్తున్నాడని, వ్యాన్‌లో 52 ఆవులతో పాటు మూడు లేగ దూడలను ఐచర్ వ్యాన్‌లో కుక్కి మరీ తరలిస్తున్నారన్నారు. ముందుగా విజయవాడలో ఆపేందుకు ప్రయత్నించగా వారు రూట్ మార్చి వారధి వైపు నుంచి గుంటూరు వైపు రాగా, కనకదుర్గ వారధి వద్ద అడ్డుకున్నామని, ముందుగా 112కు డయల్ చేయగా, తాడేపల్లి పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి లారీలో గోవులను దించినట్లు తెలిపారు. గోవులన్నింటినీ పోలీసుల ఆధ్వర్యాన అనంతవరం గోశాలకు తరలిస్తున్నట్లు సురేష్‌బాబు తెలిపారు.



లారీని అడ్డుకున్న గో పరివార్ జేఏసీ అధ్యక్షుడు సురేష్‌బాబు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

మదినిండా సంతోషం

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మేడికొండూరు: విశదల సమీపంలోని ఎన్నారై ఇంజినీరింగ్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి 2008 నుంచి 2010 వ సంవత్సరం మధ్య కళాశాలలో అడ్మిషన్ పొంది విద్యనభ్యసించిన విద్యార్థులు పాల్గొన్నారు. వారందరూ కళాశాలలో వారికున్న అనుభవాలను వారి ఎదుర్కొన్న పరిస్థితులను ప్రస్తుత విద్యార్థులతో పంచుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డి.సంజయ్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల అనుభవాలు ఇప్పుడున్న స్టూడెంట్లకు మంచి మార్గాన్ని నిర్దేశిస్తాయని తెలియజేశారు. అడకమిక్ డైరెక్టర్ కోట శ్రీనివాసు మాట్లాడుతూ వివిధ దేశాలు, సుదూర ప్రాంతాల నుంచి కార్యక్రమానికి వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తిలక్ బాబు, సివిల్ హెచ్‌ఓడీ చంద్రమౌళి, డిపార్టుమెంట్ హెచ్‌ఓడీలు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఎన్నారై కళాశాల సిబ్బంది, విద్యార్థులు

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION
ADMISSIONS
■ Admissions Online-Phase-2, BA Hist or Spl Eng B.Com Comp App, B.Sc AI/Csc, PLNM Degree College, 9177408565

REAL ESTATE
■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా, మరెన్నదైనా ప్లాట్స్ అ/కొ. సంప్ర: జనచైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత. 73823 96677
■ దసరా శుభాకాంక్షలు, గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ప్లాట్స్ & UDA అప్రూవ్డ్ ప్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. మన్నెం లతీష్‌గౌడ్ 9848986831
■ గుంటూరు NH16 వద్ద 1000 Sft 2BHK న్యూ ఫ్లాట్ 22ల, కంతేరు, లామ్, జొన్నలగడ్డ CRDA గII 20, 23 వేలు స్పాట్ రిజిస్ట్రేషన్. 83418 39704
■ గుంటూరు సిటీ, టీచర్స్ కాలనీ, మల్లిఖార్జున రావుపురం,సొసైటీ,గోరంట్ల,రెడ్డిపాలెం,అగతవరప్పాడు, పెదకాకాని, కాజా ప్లాట్లు అII కొII స్పాట్ రిజిస్ట్రేషన్ జనచైతన్య ప్రత్యేకత. 98494 73838

HOUSE FOR SALE
■ తెనాలి ఐతానగర్ గోలిడొంక వాటర్ ప్లాంట్ రోడ్, ఉత్తరం ఫేస్, పూర్తి వాస్తు ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మకం. రాఘవ. 9133391224

OLD BUILDINGS
■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్రII 9703290782, 9700442419

PLOT FOR SALE
■ తూర్పు ఫేస్ గల 276 చII గII ప్లాట్ గుంటూరు, కాకాని రోడ్డులో విజేత పేపర్ మిల్లు ఎదురు రోడ్‌లో ఇండియన్ గ్యాస్ గోడౌన్ దగ్గరలో కలదు. 9177125874, 9963674348
■ తూర్పు ఫేస్ కార్నర్ ప్లాట్ తెనాలి రామలింగేశ్వరపేట పాత ఆర్టీసి డిపో దగ్గర తోటవారివీధి నెం-2, 50x36 అడుగులు మొత్తం 200 గజాలు తూర్పు దక్షిణం రోడ్డు క్లియర్ టైటిల్ గజం 15000 (రేటు మాట్లాడుకోవచ్చు) ఫోన్ నెంబర్: 93997 64507
■ రెసిడెన్షియల్‌జోన్‌గా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పల్నాడు జిల్లా చిలకలూరిపేట బైపాస్‌కు దగ్గరలో DTCP అప్రూవ్డ్ స్థలాలు అమ్మకమునకు కలవు.చ.గ.రూ.4000/-మాత్రమే.9701683312

SERVICES
■ దేవాలయాలు, సంప్రదాయాలకు సేవ చేయడానికి & శ్లోకాలు, ఆచారాలు మరియు సనాతన ధర్మంపై ఆసక్తి గల వారు సం.ప్ర. 9392279699

దసరా స్పెషల్ ఆఫర్
సత్తెనపల్లి మున్సిపల్ లిమిట్స్‌లో గేటెడ్ కమ్యూనిటీ ఏరియాలో
2 & 3 బెడ్ రూమ్ ఫ్లాట్స్
₹.2,500/- మాత్రమే
97016 89312

PEST CONTROL
■ చెదపురుగులు బొద్దింకలు నివారణ 5సంII గ్యారంటీ AN IS O 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ, లాన్సర్ పేస్ట్ కంట్రోల్ పట్నంబజార్, గుంటూరు. 8978672824, 9848131213

WANTED
■ పేరేచర్ల, పలకలూరు, గుంటూరు, ఆటోనగర్, పల్లడిగుంట సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అ: 5th-10th. 7386585946, 7386743664
■ Wanted B or D pharmacy candidates to work in a pharmacy in guntur city, pci registration mandatory. 6300975241
■ గుంటూరు కొత్తపేట శ్రీవత్స మెడికల్ షాపు నందు పనిచేయుటకు లేడీస్ & జంట్స్ స్టాఫ్ కావలెను. 8464836686
■ విజయవాడలో A/C Rental Events కంపెనీకి డ్రైవింగ్ తెలిసిన హెల్పర్స్, A/C టెక్నీషియన్స్ కావలెను. జీతం-20-25,000/- భో+వసతి+ఫ్రీ ట్రైనింగ్. 99660 44671
■ రామకృష్ణ గ్రూప్ (AP NO-1), VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు, ఇంటి/ వంట పని, బేబీ కేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీ 16-18 వేలు. ఏజెంట్ల కమీషన్ 5000/- 93981 78409, 82475 00792
■ షాప్‌లో పనిచేయుటకు గుమస్తాలు కావలెను. గుంటూరు సిటీ లోకల్ వారు మాత్రమే సంప్రదించగలరు. సెల్ : 8142842888, 8639348580
■ తెనాలి మంగళగిరి తాడేపల్లి అమరావతిలో పని చేయుటకు స్త్రీ/పు సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్ స్త్రీలు అర్హత: 10th, 50సంIIలోపు వారు కావలెను.7337420359, 9912341209
■ తెనాలిలోని ప్రముఖ కంపెనీకి MS ఆఫీస్ అనుభవం గల స్టాఫ్ (Male) MBA / BBA చదివిన అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది కావలెను. మంచి జీతం. 9490457852, 9490457859
■ సిరి స్వీట్‌షాపు నందు వంటచేయుటకు లేడీ వర్కర్స్‌కావలెను(కారంపొడులు, పచ్చళ్ళు, హోం ఫుడ్స్). అనుభవం కలిగినవారికి ప్రాధాన్యత. 8am to 6pm, జీతం:12-15వేలు. 9347166699
■ సిరి స్వీట్ షాప్ నందు పనిచేయుటకు ఆటో మరియు కారు డ్రైవర్ కావలెను. జీతం: 15వేలు -20వేలు. సంప్రII 9347166699

20% Discount AUG 27- SEP 30
గుంటూరు-Ch.పేట హైవేలో 100 పడకల ESI హాస్పిటల్ నిర్మించబడుచున్న
8331095126, 9100752099
■ గుంటూరులోని హాస్పిటల్ నందు ఇంగ్లీషులో OP పేర్లు రాయగలిగిన లేడీ రిసెప్షనిస్ట్ లోకల్ వారు కావలెను. ANM & GNM నర్సింగ్ స్టాఫ్ కావలెను. Contact: 8892182213
■ నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా Software Courses, Softskills & spoken English లలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశం. Training కాలంలో అభ్యర్థులకు ఉచితంగా భోజనం & వసతి సౌకర్యాలు. 85200 55679
■ బాయ్‌మాల్ షోరూం గుంటూరు, నాయుడు పేట నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. వయస్సు 30సంIIలోపు. 7702173071, 9849835732
■ మంగళగిరి, సత్తెనపల్లి, లాం, గుజ్జనగుళ్ళ ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & గుంటూరు ఆఫీసు నందు DTP ఆపరేటర్ కావలెను. 9866618811, 9866618877
■ ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజిలో పని చేయుటకు లైబ్రేరియన్స్, సివిల్ సూపర్వైజర్స్, సెక్యూరిటీ ఏజెన్సీ, గార్డినర్స్, క్యాంటీన్ ఫుడ్ సర్వింగ్ మెంబర్స్, లేడీవార్డెన్, నెట్వర్క్స్ అడ్మిన్, ప్లంబర్ & కార్పెంటర్స్ కావలెను. 9666777060, 8639848102
■ టవర్స్‌స్ ఎడ్యుకేషన్ నందు పని చేయుటకు టెలికాలర్స్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 9502433551
■ స్త్రీ అభ్యర్థిని హిందూ 35 సం లోపు విజయవాడలో ఇంటిలోనే ఉంటూ అన్ని పనులు, మగ మనిషికి VEG వంట చేయుటకు జీ: 17 వేలు 92472 88381

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
గుంటూరు
7075167663
7075167541

గమనిక